# పరాజిత

రచన :
సి. పున్నయ్య

ఆమె, వెంట ఆరేళ్ళపిల్ల ఆ నగరంలో ఎక్జిబిషన్ సంబరంలో మెల్లమెల్లగా వాడవాడ తిరుగుతున్నారు. చేతిలో ఒకమూట యుంది, కట్టుగుడ్డలు బొత్తిగా చీలికలు, పేలికలుగా నున్నవి. పిల్ల కేదోగాని డబ్బుకు కొని పెట్టినట్లున్నది—తింటూ ఆమె వెంట నడుస్తున్నది. ఆమెనుచూచి అనేకులు పిచ్చిబాగుల దనుకొనియుంటారు. ఆమె ముఖమీద తాండవిస్తున్న కళ, ఆమె చూపులు. అప్పుడప్పుడు ఆమె నవ్వే నవ్వు వికృతంగా కనుపిస్తున్నవి. పిల్ల, జల్లలను వెంటబెట్టుకొని వచ్చినవారు ఆమెనుచూచి పిల్లలు భయపడతారేమోనని తొలగేసుకొని పోతున్నారు.

నేను, మా ఆవిడ పిల్లలతో ఎక్జిబిషన్ ఆవరణలోనే తిరుగుతున్నాము. కాని అప్పటివరకు నే నామెను అంత పరిశీలనగా చూడలేదు, మే మంతా తండోపతండాలుగా రంకులరాటముదగ్గర గుమిగూడాము. రమ, కనకమ్మ రాటణమెక్కి తిరగాలని మారాం పెడ్తున్నారు. నేను వాళ్ళమ్మ ఎంతచెప్పినా వినడంలేదు. చిన అమ్మాయి నా చేతుల్లోనుండి క్రిందికి దిగకుండా భీష్మించుకొని కూర్చున్నది, ఈ కోలాహలంలో ఆ పిల్లతోటి, ఆమె నా ముందుకు వచ్చి నిలబడియుండడం నా దృష్టికి వచ్చింది. అమెమాత్రం నన్ను చూడలేదు. చూచినట్లయితే ఎంత అప్యాయంగా పలకరించేదో మమ్ములను చూచి ఎంత ఆనందపడేదో !—దాంతోపాటు ఎంత అసూయకు, విచారమునకు గురి అయ్యేదో !

నే నామెను తేరిపార చూడలేకపోయాను. నాలోని మానసిక దౌర్బల్యం కాబోలు !—ఎందుకో ముందుకు పొమ్మని నెట్టింది. ఆమె కంటబడకుండా తప్పుకోవాలనే ఆదుర్దాకొద్దీ కాళ్లు చరచర నడువసాగినవి. నా వెంబడి పిల్లలు, మా ఆవిడ గొణుగుకుంటూ, రుసరుసలాడుతూ నడువసాగారు. ఆమె మా చూపుకు మరుగుపడిపోయింది. కాని నా హృదయభారం మాత్రం తగ్గలేదు.

"మే మేమైనా కొనిపెట్టమని అడుగుతా మని నాన్న గబగబ ముందుకు పరుగెడుతున్నాడమ్మా !" అన్నది కనకమ్మ.

"ఏమిటండీ ! యీ పరుగులు తీయడం—ఏమీ కొనకపోయినా చూడనైనా చూడనివ్వరేం" అన్నది కాంతం.

అశ్రుపూరితాలయిన కండ్లను తుడుచుకుంటూ "కాంత్ ! రంగులరాట్నముదగ్గర మనముందొక స్త్రీ పిల్లలను వెంటబెట్టుకొని యుండింది చూచావా ?" అన్నాను.

"ఎవరండీ ?—ఎవరో బిచ్చగత్తెగదా !"

"అవును—యీనాడు బిచ్చగత్తె. ఆమె ఎవరో, ఎలా పెరిగిందో, యిప్పు డీ గతి ఎందుకు పట్టిందో నాకు తెలుసు—నీ కేంతెలుసు ! నీ వామె చరిత్ర వింటే ఎంతగానో విచారపడతావు"

"అంటే......"

ఆ మైదానంలోనే ఒకప్రక్క బహిరంగ నాటక ప్రదర్శనము జరుగుతున్నది. స్త్రీలు, పురుషులుకూడ ఎగబడి చూస్తున్నారు, మా ముగ్గురు పిల్లలను ఒక ప్రక్కగా కూర్చొనబెట్టి మేము సమీపంగా ఒకచోట కూర్చున్నాం.

కాంత ! ఆమె ఎవరోకాదు—మా మేనమామ కుమార్తె. ఆమెను వాళ్ళ నాన్న ఎంతో గారాబంగా పెంచాడు. మిగిలిన పిల్లలను ఒకరకంగాను, ఆమెను ప్రత్యేక శ్రద్ధ, ప్రేమానురాగాలతో పెంచాడు. మణి ఏడుస్తున్న దంటే మా మామ వలవల ఏడ్చేవాడు. తనుతినేముద్దలో కూడ మణికి భాగం పెట్టేవాడు. ఆమె చిన్నప్పుడు తన గుండెలమీద పండుకోబెట్టుకొని నిద్రబుచ్చేవాడు. తినుటకు ఏదితెచ్చినా, యింట్లో ఏదిచేసినా మణికి ముందుపెట్టి కాని తనైనా తినేవాడు కాడు.

మణికి క్రమంగా పెండ్లియీడు వచ్చింది. తండ్రి సంబంధాలకని వెతుకులాట మొదలుపెట్టాడు. బంగారం లాంటి అనేక సంబంధాలు వచ్చినవి కాని తల్లి తన పుట్టింటిప్రాంతంలో యిచ్చి చేయాలనే ఉద్దేశం మనసులో పెట్టుకొని ఏనో కుంటిసాకులు, ఎన్నికలు పెట్టి చెడగొట్టింది, తండ్రికి మాత్రం మణిని దగ్గర ప్రాంతంలో

* ముఖచిత్రం : నరసూ స్టుడియో వారి "భలేఅమ్మాయి" లో సావిత్రి. *

యిచ్చిచేస్తే రాకపోకలకు అనుకూలంగా నుంటుందనీ, తనపిల్ల యించుమించుగా కండ్ల ఎదుట నున్నట్లుగా నుండాలని పట్టుదల. ఏలాగయితేనేం విశ్వప్రయత్నం చేసి సంబంధం మాట్లాడి ముహూర్తాలు పెట్టుకొని వచ్చాడు మణితండ్రి. మేళాలు, తాళాలు అశేష బంధు మిత్ర బలగంతో వైభవంగా వివాహమయింది. వరుడు ఈడుజోడైనవాడైనా, చదువుకున్నవాడైనా, గౌరవనీయమైన కుటుంబమునందలివాడైనా తనయిష్టాన్ని పాటించకుండా పెండ్లి జరుగుతున్నంతసేపు ఏడుస్తూనేయుండింది మణితల్లి.

సంవత్సరము తీరానిండలేదు. హఠాత్తుగా పదిరోజులు జ్వరముతగిలి మణిభర్త చనిపోయాడు. దాంతోటి మణీతండ్రి కడుపు చెరువైంది, బాగా 13సంవత్సరాలవయస్సు లేదు—పెండ్లంటే ఏమిటో, అత్తగారి యిల్లంటే, వైవాహిక జీవితమంటే ఊహించగలిగిన వయస్సయినాకాదు. ఇక ఆమెభవిష్యత్తు ఏమిటి? అత్తగారియింటనైనా చెప్పుకోతగ్గ ఆస్థిపాస్తులు లేవు. పెండ్లప్పుడు పెట్టిన వెయ్యి రూపాయల నగలుమాత్రం నిలబడ్డవి వారిచేతిలో. ఆమె కలకాల జీవితము ఎలా సాగాలా?—అనేచింతలో పిచ్చివాడైపోయాడు మణితండ్రి.

మా మామ ఛాందసుడు. వృత్తి పౌరోహితము. ఆయన మణికి పునర్వివాహము తలపెట్టగలదనేది ఊహించరానిది, పైగా ఈ రోజుల్లో వితంతు వివాహాలను ధైర్యంగా సమర్థించగలిగినవారు చాల కొద్దిమంది. ఒకవేళ బహిరంగంగా కొందరు సమర్థించినా స్వయంగా వివాహం చేసికొనడానికి సిద్ధపడేవారు కాని, చేయగలగేవారు మరీ అరుదు. ఈ పరిస్థితులలో మణికి పునర్వివాహం చేస్తానని ఆమెతండ్రి ఏలా సాహసించకలుగుతాడని అనుకుంటాము?

మణితండ్రి ఆమె దిగులుతో క్రుంగి క్రుశించిపోయి గుండెజబ్బుతో చనిపోయాడు.

మణి అన్నయ్య మద్రాసు నగరంలో ఉద్యోగం చేస్తున్నవాడు. చదువుకొని పట్నవాసపు వాతావరణానికి అలవాటు పడినవాడు కావడంచేత అభ్యుదయభావాలు కలవాడు. తండ్రి చనిపోగానే చెల్లెలిని మద్రాసుకు పిలుచు

(తరువాయి 23 వ పేజీ)



(6 వ పేజీ తరువాయి)

(6 వ పేజీ తరువాయి)

కొనివెళ్ళి చదువు చెప్పించాలని విద్యాలయంలోచేర్చాడు. రాత్రింబగళ్లు ఆమె విద్యా పురోభివృద్ధులకు ఆరాటపడే వాడు. అయితే లాభమేముంది?—మణికి చదువుమీద ధ్యాసలేదు, ఎప్పుడూ ఒకమూల విద్యాలయంలోకూర్చొని తనలో తాను తోచినప్పుడు మాట్లాడుకొంటుండేది. ఉపాధ్యాయులు చెప్పే చదువు ఏమాత్రం ఆమె బుర్ర కందేది కాదు. ఎవరేమి పలకరించినా వారితో మాట్లాడేదికాదు. నయాన, భయాన పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయ వర్గము మణికి విద్యాబుద్ధులు గరపాలని ప్రయత్నించారు. కాని లాభం లేకపోయింది. ఒకరోజున విద్యాలయంలో ఎవరికీ తెలియకుండా పరారియై అన్నయ్య పనిచేస్తున్న ఆఫీసుకుచేరి భోరున ఏడవసాగింది.

మణి అక్కకిదంతా ఆయోమయంగా నుండింది. చెల్లెలిని ఎంతో బుజ్జగించాడు, అప్పటికిని ఆమె ఏడ్పు ఆగలేదు.

'నాకు చదువువద్దు; పెండ్లిచెయ్యి' అని వలవల ఏడ్వ సాగింది.


ఆయనకు పిచ్చిపట్టి నట్లయింది. యీ రగడను చూచి తోటివారు నవ్వుతారనే బాధ ఒకప్రక్క లేచింది. మెల్లగా యింటికి తీసికొని వెళ్ళాడు. మరల విద్యాలయంలో ఆమెను చేర్చాలని ప్రయత్నించాడు కాని లాభంలేక పోయింది. ఇకదరి, డొంకతోచక తీసుకొనిపోయి అమ్మమ్మగారి యింట్లో వదిలేస్తే మేనమామ విద్యాబుద్ధులు చెప్తాడు కదాయని పిలుచుకొనిపోయి వదిలేసి వచ్చాడు.

ఇకనేం అక్కడ అమ్మమ్మ, ఆమెతో అమ్మచేరి అలిమేలుమంగాపురంలో భగవత్సన్నిధిన మణికి పెండ్లిచేశారు.

'అయిందమ్మ పెండ్లి, అణిగిందమ్మ రంధి' అన్నట్లు పెండ్లయినట్లనిపించింది, తీరా తెలిసిన వివరాలేమిటంటే మణిని పునర్వివాహం చేసికున్న వానికి భార్య, ఒకబిడ్డ యున్నారట. మామగారికి అతనికి కీచులాటవచ్చి భార్యను కోరినప్పుడు పంపక పోయేసరికి అలిగివచ్చి మణిని వివాహ మాడడానికి తయారయ్యాడు, తానికముందు మొదట భార్యను ఏపరిస్థితులలోను పలుకనని భగవంతుని ఎదుట ప్రమాణంచేసి మణిని వివాహమాడాడు.

ఒకటి, రెండు సంవత్సరాలు మణి తన భర్తతో సుఖంగానే కాపురంచేసింది. ఏ గొడవలులేవు. ఇంతలో గర్భవతిఅయి పిల్లను కన్నది. కాని పాపం పురిట్లో కాళ్ళ చేతులకీళ్ళు పట్టుకొని పోయినవి. లేవలేదు—కూర్చోలేదు—నడువలేదు—బొత్తిగా మంచంలోని బ్రతుకయింది. మణి అన్న, భర్త కూడ ఆమెకు చికిత్సకని చాలా శ్రమపడ్డారు; డబ్బు ఖర్చుపెట్టారు. కాని స్వస్థత





శర్వాణి పిక్చర్స్‌వారి
"అక్కచెల్లెలు" లో
అమరనాథ్, క్రిష్ణకుమారి

చెందుతున్న చిహ్నాలు కనుపించలేదు. దాంతో మణి భర్తలో నిస్పృహ, విరక్తి సూచనలు పొడగట్ట సాగినవి. దీనిని గమనించి మొదటి భార్య తరపు అత్తగారు మామగారు రహస్యంగా రాయబారాలు జరుపసాగారు ఆయనతో. ఉన్నట్లుండి మణిభర్త భార్యను వదిలేసి పరారియైనాడు.

మణి భర్తను వెతుక్కుంటూ అమ్మ, అన్న మణిని వెంటబెట్టుకొని అతని స్వగ్రామానికి వెళ్ళారు. ఆయనకేం —స్థిమితంగా మొదటి భార్యతో నున్నాడు.

'ఏం మర్యాదయ్యా! యిది! మొదటిభార్య నేలుకోనంటేకదా మా అమ్మాయిని నీకిచ్చిచేసింది! యిప్పుడు నీవిలా మోసంచెయ్య ద్రోహం కదూ!' అన్నది మణి తల్లి.

'అయితే మీరనేది—కాళ్ళ చేతులులేని మీ అమ్మాయి జీవితంతోపాటు నా జీవితాన్ని కూడ నిర్వీర్యం చేసికోమనా' అన్నాడా ముఖం చిట్లిస్తూ.

'అలాగంటే ఎలగా బావా! ఎదో జబ్బుచేసింది కాబట్టి యిప్పుడట్లా యుంది—యివ్వాళ కాకపోతే రేపు నయం కాక పోతుందా' అన్నాడు మణి అన్న.

ఏమి చెప్పడానికి పాలుపోలేదు.

'సరే మణిని కూడ వదిలేసిపొండి—యిద్దరూ ఏదో యుంటారు'

మణిని అక్కడ వదిలేసి తల్లి స్వగ్రామానికి, అన్న మద్రాసుకు వెళ్ళారు.

నాలుగయిదు నెలలలో మణి మెళ్లోని నానుపేట. చెవుల కమ్మలు. అమ్మడం, ఖర్చుపెట్టడం జరిగింది, ఆమె దగ్గర యిక గురిగింజ ఎత్తు బంగారము కూడ లేదు,

ఒకరోజున పుట్టింటికి పిలుచుకొని వెళ్తానని మణిని బిడ్డతోసహా వెంటబెట్టుకొని రైలులో వెళ్ళితనూ వాళ్ళతోపాటు దిగినట్లేదిగి బండి కదలపోయేటప్పుడు యింకొక పెట్టెలో ఎక్కి మణిని వదిలేసి పోయాడు.

మణి, బిడ్డ భోరున ఏడ్వసాగారు. స్టేషను మాస్టరు, గుమాస్తాలు చందాలు వేసుకొని బండి మాట్లాడి పుట్టింటి గ్రామానికి ఎక్కించి పంపారు,

మణిని చూడగానే తల్లి ఆశ్చర్యపడింది. ఎందుకు వచ్చావని అడిగింది. జరిగిన సంగతిని చెప్పేసరికి 'నేను నిన్నెక్కడ పోషించేది! వెళ్ళిపో;' అని యింట్లోనుండి బయటికి గెంటేసింది.

'పోయినది పోగా నాసొమ్ము మీ దగ్గర యున్నది కదా!—నాది నాకిచ్చెయ్యండి' అన్నది.

'ఆ సంగతి నాకు తెలియదు—మీ అన్నయ్యను అడుగు' అని తలుపు తాళం వేసుకొని ఎక్కడికిపోయిందో అంతులేదు.

నాలుగు రోజులు ఆయింటి ముందున్న వేపచెట్టు నీడ అలమటించి, ఆయన్ను ఆయమ్మపెట్టిన మెతుకులు తిని, యిరుగుపొరుగువారు దయ తలచి పిలుచుకొని రైలు ఎక్కించి పంపిస్తే ఎక్కడికి పోయిందో, ఎక్కడెక్కడ తిరిగిందో - యీ రోజున యిక్కడ కనుపిస్తున్నది పాపం! అప్పటినుండి యీ విధంగానే తిరుగుతున్నది' అన్నాను.

'అమ్మా! అమ్మకు నిద్రవచ్చి కునుకుపాట్లు పడుతున్నది' అంటూ కనకమ్మను వెంటబెట్టుకుని వచ్చింది.

అందరం లేచి యింటికి బయలుదేరి వెళ్ళాం.

* * *

ఆరు నెలలు గడచిన తరువాత ఒక రోజున పేపరు చదువుతుంటే అందులో 'ఎవరో అనాథ—చిత్తూరు సమీపంలో రోడ్డు ప్రక్కన చెట్టుక్రింద చనిపోయి పడియుంది. ఆమె ప్రక్కన ఏడుస్తున్న పిల్లను క్రిష్టియన్ మిషనరీలు తీసికొనివెళ్ళి పెంచుతున్నారు' అని యున్నది.

'పాపం! ఆమె మణియై వుండాలి!'

మా ఆవిడ గదిలోకివస్తూ 'ఏమిటండీ అంత తధేక ధ్యానంగా చూస్తున్నారు పేపర్ను' అన్నది.

పేపరు ఆమెకుయిచ్చి 'ఇదిగో యిది చూడు' అని మనం ఎక్జిబిషన్ చూడడానికి పోయిననాడు చూస్తిమే..'' అన్నాను.

'అదేమిటండీ!—యిలా దిక్కులేనిచావు వచ్చింది!—ఆమెకు పెట్టిన సొమ్ము ఏమయిందో!'

దాన్ని అనుభవించిన వాళ్ళు అనుభవించారు, పాపం చివరికి కాగలి పట్టంది మణికి' అన్నాను.

---

మాడరన్ థియేటర్సువారి

# వీరకంకణము

మోడరన్ థియేటర్స (సేలం) వారు నిర్మిస్తున్నా వీరకంకణం (తెలుగు) షూటింగు దాదాపు పూర్తి అయినట్లే. యీ నెలలో విడుదల అనుకుంటున్నారు.

దేశ క్షేమమునకై తన ప్రియభర్తనీ త్యాగముచేసిన ఒకానొక భారత స్త్రీయొక్క వీర గాథ. శ్రీ యన్. టి. రామారావు, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, కె. వి. యస్. శర్మా, పేకేటి, జమున, కృష్ణమూర్తి, గిరిజ, రమాదేవి, తిలకం, ఇ. వి. సరోజ మొదలగు ప్రసిదులంతా నటించారు. శ్రీ యన్. టి. రామారావు, జగ్గయ్య, జమునల సాహసకృత్యాలు కత్తి యుద్దాలు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి పేకేటిగార్ల కడుపుబ్బించే హాస్యనటన యీ చిత్రానికి జీవం.

శ్రీ సుసర్ల దక్షిణామూర్తిగారు యీ చిత్రానికి వీనుల విందుగొల్పే సంగీతాన్ని సమకూర్చారు. కన్నుల పండుగచేసే ఫోటోగ్రాఫ్ అమూల్యమైన సెట్టింగులు, శ్రీ ఆరుద్రగారి భావగర్భితమైన మాటలు, పాటలు, యీ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలు.

ఈ చిత్రాన్ని శ్రీ జి. ఆర్. రావుగారు డైరెక్టు చేసారు.



మాడరన్ థియేటర్స్‌వారి "వీరకంకణం" లో ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ.